**కాబూల్‌లోని టెక్నికల్ మిషన్ ఆఫ్ ఇండియా స్థాయి భారతదేశ రాయబార కార్యాలయ స్థాయికి పెంపు**

అక్టోబర్ 21, 2025

ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి ఇటీవలి భారతదేశ పర్యటన సమయంలో ప్రకటించిన నిర్ణయానికి అనుగుణంగా, ఆఫ్ఘనిస్తాన్‌లో భారతదేశ రాయబార కార్యాలయ స్థాయికి కాబూల్‌లోని టెక్నికల్ మిషన్ అఫ్ ఇండియా స్థాయిని ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరిస్తుంది. పరస్పర ప్రయోజనాలు గల అన్ని రంగాలలో ఆఫ్ఘన్ తరపు ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరచాలనే భారతదేశం యొక్క సంకల్పాన్ని ఈ నిర్ణయం నొక్కి చెబుతుంది. ఆఫ్ఘన్ సమాజం యొక్క ప్రాధాన్యతలు మరియు ఆకాంక్షలకు అనుగుణంగా ఆఫ్ఘనిస్తాన్ యొక్క సమగ్ర అభివృద్ధి, మానవీయ సహాయం మరియు సామర్థ్యం-నిర్మాణ కార్యక్రమాలకు భారతదేశం యొక్క సహకారాన్ని కాబూల్‌లోని భారత రాయబార కార్యాలయం మరింత పెంచుతుంది.

న్యూ ఢిల్లీ

అక్టోబర్ 21, 2025